క్లుప్తంగా

అశ్విని పేరంటాలమ్మ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



అశ్విని పేరంటాలమ్మ తల్లి

దెందులూరు: సంతాన లక్ష్మిగా, ఆపద మొక్కుల అమ్మగా పేరొందిన గాలాయగూడెం అశ్విని పేరంటాలమ్మ ఉత్సవాల పోస్టర్‌ను విడుదలయ్యాయి. శనివారం పోస్టర్లను అన్ని మండలాలకు, గ్రామాలకు పంపారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి కుంకుమ పూజలు, సాంస్కృతిక ప్రదర్శనలు, సినీ మ్యూజికల్ నైట్స్ నిర్వహిస్తారన్నారు. 28న రాత్రి 8.30 గంటలకు డ్రీమ్స్ ఆర్కెస్ట్రా, 29న రాత్రి ప్రముఖ రంగస్థల నటులతో 8.30 గంటలకు దేవ నర్తకి నాటక ప్రదర్శన, 30న అగ్ని గుండ ప్రవేశం, అనంతరం అన్నదానం ఉంటుందన్నారు. 30న రాత్రి సితార ఈవెంట్స్‌తో మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు చర్యలు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

పెదవేగి : ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని పెదవేగి ఎస్సై వి రాజేంద్రప్రసాద్ అన్నారు. త్వరలో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో పెదవేగి మండలం విజయరాయి నడిపల్లి, జానంపేట గ్రామాల్లో ప్రత్యేక భద్రతా బలగాలతో పోలీసులు శనివారం కవాతు నిర్వహించారు. గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణం నెలకొనాలని, ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావివ్వకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు, నూజివీడు డీఎస్పీ లక్ష్మయ్య సూచనల మేరకు, పెదవేగి సీఐ కొండవీటి శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై వి.రాజేంద్రప్రసాద్, సిబ్బంది ఆయా గ్రామాల్లో కవాతు నిర్వహించారు.

పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన జీవితం



శిశుగృహాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి

ఏలూరు (టూటౌన్): పరిశుభ్రతను పాటిస్తేనే ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చునని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ అన్నారు.ఈ నెల ఏడవ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక విద్యానగర్‌లోని శిశు గృహాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందుతున్న వైద్య సదుపాయాలపై, పరిశుభ్రతపైన అక్కడి సిబ్బంది, అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంచి ఆరోగ్యం కోసం స్వచ్ఛమైన గాలి, నీరు, పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ.శిశు సంక్షేమశాఖ పీడీ కేవీఏఎల్ పద్మావతి, డీసీపీఓ సూర్యచక్రవేణి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

62 మందికి ఉచిత వైద్య పరీక్షలు



కామినేని ఆస్పత్రి వైద్యులు కొడాలి రామ్ ప్రసీన్‌ను సత్కరించిన మానవత సభ్యులు

ఏలూరు (టూటౌన్): మానవత సభ్యులు 62 మంది ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంపై మానవత ఏలూరు అధ్యక్షుడు మేతర అజయ్‌బాబు హర్షం వ్యక్తం చేశారు. కామినేని ఆస్పత్రి ఏలూరు బ్రాంచి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.2వేలు విలువైన సుగర్, కొలెస్ట్రాల్, కిడ్నీ, లివర్, గుండె పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తూ డాక్టర్ కొడాలి రామ్ ప్రసీన్‌ను మానవత ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానవత ఏలూరు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే భవిష్యత్తుకు భద్రత

జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ



దెందులూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ



పాత పెదపాడులో ప్రచారం చేస్తున్న సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్



నాగులదేవునిపాడులో ప్రచారం చేస్తున్న కామిరెడ్డి నాని, సర్పంచ్ చిలకా వెంకటసుబ్బారావు



కొండలరావుపాలెంలో కొఠారును కలిసి మద్దతు తెలిపిన కొల్లేరు నేతలు

దెందులూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రతి ఒక్కరికీ భవిష్యత్తు, భద్రత ఉంటుందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. శనివారం రాత్రి దెందులూరు నియోజకవర్గంలో 16వ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా దెందులూరులో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పోకల రాంబాబు, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, నాయకులు ఆధ్వర్యంలో నేను సిద్ధం- మా ఊరు సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి అయిన వెంటనే అమలు చేశారని గుర్తు చేశారు. రానున్న కాలంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో దెందులూరు ఎమ్మెల్యేగా కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ ఘన విజయం సాధించడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, ఎంపీటీసీ తాళ్ళూరి నాగరాజు, కోఆప్షన్ మెంబర్ తాళ్ళూరి ఆనంద్, జిల్లా కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరి రాజు, సప్పా మురళీ, మండల నాయకులు యువజన విభాగం మండల అధ్యక్షులు గోరిపర్తి శ్రీనివాస్, నిట్టా గంగరాజు, కొంగర రత్నకుమార్, నాయకులు తొత్తడి కృష్ణ, ఐనంపూడి రాము, కమ్ముల రవి, గుంపుల ఇస్రాయేలు, బళ్ళ విజయ్‌కుమార్, మాగంటి రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన వైఎస్సార్ సీపీకే సాధ్యం

పెదపాడు: ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థి అబ్బయ్యచౌదరిని భారీ మెజార్టీతో గెలిపించాలని పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ తెలిపారు. పెదపాడు మండలంలోని పాతపెదపాడులో నేను సిద్ధం మా ఊరు సిద్ధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తూ నేను సిద్ధం మా ఊరు సిద్ధం అంటూ ప్రజల మద్ధతు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు రెడ్డి స్వర్ణకుమారి, మార్కెట్ యార్డు డైరక్టరు కట్నేని తులసీరామ్, శిఖా శ్రీనివాసరావు, వార్డు మెంబరు పునుకొల్లు రామయ్య, థామస్, యాకోబు, భాస్కరరావు పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి

దెందులూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఇంటింటా, ఊరువాడ ప్రతి గ్రామ శివారు ప్రాంతాల్లో జగనన్నను ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని కోరారు. శనివారం నాగులదేవునిపాడులో సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మేమంతా సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లల్లో ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, బోయపాటి గణేష్, ముసునూరు వెంకటేశ్వరరావు, మరీదు రాజా, పెద్దిశెట్టి బసవయ్య, రాజేష్, శ్రీధర్ ఉన్నారు.

కొల్లేరు నాయకులంతా ఎమ్మెల్యే కొఠారు వెంటే

పెదవేగి : కొల్లేరు నాయకులంతా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి అండగా నిలిచారు. ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి మద్ధతుగా పెద్ద ఎత్తున కొల్లేరు వైఎస్సార్ సీపీ నాయకులు కదిలి వచ్చారు. శనివారం రాత్రి పెదవేగి కొండలరావుపాలెం క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు కొఠారు రామచంద్రరావును ఏలూరు రూరల్ మండల కొల్లేరు ప్రాంత వైఎస్సార్ సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించుకుని, రెండవసారి దెందులూరు గడ్డపై వైఎస్సార్ సీపీ జెండాను ఎగరేస్తామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ఒక సైనికుడిలా పని చేయాలని పార్టీ నాయకులకు కొఠారు దిశా నిర్దేశం చేశారు.

సంక్షేమ పాలన కోసం జగన్‌ను గెలిపించాలి



ఎంఎంపురంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

- ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- ఎంఎంపురంలో ఎన్నికల ప్రచారం

భీమడోలు: కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పాలన అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పిలుపునిచ్చారు. పూళ్ల పంచాయతీ శివారు ఎంఎంపురం గ్రామంలోని దళితవాడలో శనివారం రాత్రి మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తూ ఐదేళ్లుగా అందిన సంక్షేమ లబ్ధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే వాసుబాబు కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఏ పని కావాలన్నా పేదలు జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడేవారని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎటువంటి సిఫార్సు లేకుండా నేరుగా ఇంటికే సంక్షేమ లబ్ధి అందుతుందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రూ.2.70 లక్షల కోట్ల నగదును సంక్షేమ పథకాల రూపంలో ప్రతి గడపకి చేర్చి ఆ కుటుంబాల అభివృద్ధికి తలమానికంగా నిలిచిందన్నారు. ఈ ఐదేళ్లలో గడప చెంతకే పథకాలు అందించి ప్రతి కుటుంబంలో వెలుగులు నింపామని, రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆత్మ విశ్వాసంతో తమ కాళ్లపై నిలబడేలా జీవన పరిస్థితులను మార్చింది జగనన్న అన్నారు. జగనన్న ప్రభుత్వం మరోసారి సేవ చేసేందుకు ప్రజల ఆశీస్సులు మెండుగా ఉండాలన్నారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాయం సుజాతప్రసాద్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు నాడు వెంకటరమణ, డీసీసీబీ డైరెక్టర్ కందులపాటి రాజీలు, ఎంపీపీ కనమాల రామయ్య, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ జూనియర్, పార్టీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ఎం.జాన్సన్, మండల యూత్ కన్వీనర్ మద్దుల రాజా, జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మగుంట రంగ, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, భీమడోలు సీహెచ్‌సీ చైర్మన్ చింతా శ్రీరామచంద్రమూర్తి, ఎంపీటీసీలు గంటా శ్రీనివాసరావు, గొందు కృష్ణ చైతన్య, సయ్యద్ ఆజామ్, పాల్నాటి శ్రీను, జిల్లా ఎస్సీ జాయింట్ కార్యదర్శి అంబటి నాగేంద్ర ప్రసాద్, సర్పంచులు మానుకొండ నాగేశ్వరరావు, నీలం శ్రీను, పాము సునీతమాన్‌సింగ్, వెజ్జ బాలాజీ, ఉప సర్పంచ్ పెద్దిరెడ్డి బ్రహ్మానాయుడు, నాయకులు పుప్పాల గోవర్ధన రామానుజం, నల్లిమిల్లి నాగరాజు, ఇశ్రాయేలు, సైదు సౌందర్య, ఓగిరాల చంద్రం, పుప్పాల బుజ్జులు తదితరులు పాల్గొన్నారు.



గోపినాథపట్నంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

బలహీన వర్గాల ఆశాజ్యోతి జగన్

ఉంగుటూరు: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. శనివారం ఉంగుటూరు మండలం గోపినాథపట్నం దళితవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అని ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేయాలని కోరారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సోదరుడు చిన్నబాబు, సర్పంచ్ పుత్సకాయల విష్ణుమూర్తి, పార్టీ మండల అధ్యక్షుడు మరడ మంగరావు, పార్టీ పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి పాల్గొన్నారు.

వట్టి వెంకటరంగ పార్థసారథి సేవలు చిరస్మరణీయం



వట్టి వెంకటరంగ పార్థసారథి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

భీమడోలు: ఉమ్మడి రాష్ట్ర మాజీ ఎమ్మెల్సీ, డీసీసీబీ మాజీ చైర్మన్, దివంగత వట్టి వెంకట రంగ పార్థసారథి సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. పూళ్ల పంచాయతీ శివారు ఎంఎంపురంలోని వట్టి వట్టి వెంకట రంగ పార్థసారథి ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత కేవీపీ రామచంద్రరావు, జనసేన ఉంగుటూరు అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసుబాబు, పార్థసారథి కుమారుడు రమేష్, మనవడు వట్టి పవన్‌ను పరామర్శించారు. అనంతరం వాసుబాబు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అభివృద్ధికి వట్టి వెంకటరంగ పార్థసారథి ఎనలేని సేవలందించారన్నారు. వారి వల్ల ఆ గ్రామానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. నేటి రాజకీయాలకు ఆయన కుటుంబం ఆదర్శంగా నిలిస్తుందన్నారు. ఆయన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు నౌడు వెంకట రమణ, సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్, డీసీసీబీ డైరెక్టర్ కందులపాటి రాజీలు, ఎంపీటీసీ గంటా శ్రీనివాసరావు, ఆజామ్, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు తుమ్మగుంట రంగ, వైసీపీ నేత పుప్పాల గోపి, జిల్లా నలుమూలల నుంచి వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బీఈడీ కళాశాల అధ్యాపకుడి మృతికి సంతాపం

దెందులూరు: సోమవరప్పాడు సెయింట్ జాన్స్ బీఈడీ కళాశాల అధ్యాపకుడు దిరిశిన అగస్టీన్ విద్య, సేవ, ఆధ్యాత్మిక రంగాల్లో ఎనలేని కృషి చేశారని, ఆయన ఆకస్మిక మరణం తమను కలిచివేసింది ఆర్‌సీఎం ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు, వికార్ జనరల్ డాక్టర్ ఫాదర్ పీ.బాల శనివారం అన్నారు. ఫాదర్ బాబు జార్జి, డెంటల్ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ జీ.మోజెస్, బిషప్ సెక్రటరీ, ప్రొక్యూరేట్ ఫాదర్ రాజు, ఫాదర్‌మైఖేల్, ఫాదర్ ఇమ్మానియేలు, బీఈడీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సంతాపం తెలిపారు.

వడదెబ్బపై విద్యార్థులను అప్రమత్తం చేయాలి



మూల్యాంకన కేంద్రంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న డీఈఓ, ఏపీటీఎఫ్ నాయకులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వేసవి కాలంలో నమోదయ్యే గరిష్ట స్థాయి ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున దీనిపై విద్యార్థులను అప్రమత్తం చేయడంతోపాటు అవగాహన కల్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. అబ్రహం ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక గ్జేవియర్ నగర్‌లోని సెయింట్ గ్జేవియర్ హైస్కూల్లో జరుగుతున్న 10వ తరగతి జవాబుపత్రాల మూల్యాంకన కార్యక్రమం సందర్భంగా ఉపాధ్యాయ సంఘం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన డీఈఓ అబ్రహం మాట్లాడుతూ వేసవి కాలంలో చిన్నారులు ఎండల్లో తిరగకుండా ఇంటిపట్టున ఉండేలా వారికి అవగాహన కలిగించాలన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమీషనర్ ఎల్. శ్రీకాంత్, డిప్యూటీ క్యాంప్ అధికారి బీ. బుధ వ్యాస్, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీఏ సాల్మన్ రాజు,జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టీ. రామారావు, బీ. రెడ్డిదొర, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. దొరబాబు, చింతలపూడి, నిడమర్రు, ఏలూరు నగర బాధ్యులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన కమిషనర్



కూలీలతో మాట్లాడుతున్న సునీల్

ఏలూరు రూరల్: ఏలూరు రూరల్ మండలం కొల్లేరు గ్రామాల్లో శనివారం రాష్ట్ర రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ సునీల్ పర్యటించారు. మధ్యాహ్నం 11 గంటలకు పైడిచింతపాడులో ఉపాధి కూలీలు చేస్తున్న పనులు పరిశీలించి అనంతరం వారితో మాట్లాడారు. నెలకు ఎన్నిరోజులు పని దినాలు చేస్తున్నారు, వేతనాలు అందుతున్నాయా అని ప్రశ్నించారు. పలువురు కూలీలు వేతనాలు పెంచాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూలీలకు తాగు నీరు, నీడ కోసం టెంట్లు, ప్రాథమిక చికిత్స తదితర కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. డ్వామా పీడీ ఏ రాము, ఏపీడీ సుధాకర్‌తో పాటు ఏపీఓ కిషోర్, ఇంజినీర్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

పెదవేగి : ద్విచక్రవాహనంపై వెళుతున్న ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదానికి గురి కాగా ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్సై వి రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదవేగి మండలం రాట్నాలకుంటకు చెందిన సుధీర్ మరో వ్యక్తితో కలిసి ద్విచక్రవాహనంపై వెళుతూ లక్ష్మీపురం గార్డెన్స్ సాయి స్థూపం సమీపంలోని జాతీయ ఆయిల్ పామ్ పరిశోధన స్థానం వద్ద పడిపోయి ఉన్నారని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో సుధీర్ మృతి చెందగ మరో వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు ఎస్సై తెలియజేశారు.

ఎంటీయూ 1293 వరి వంగడంతో అధిక దిగుబడులు

- వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం వెల్లడి
- పూళ్లలో వరి క్షేత్రాల సందర్శన



పూళ్లలో వరి క్షేత్రాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

భీమడోలు: చౌడు భూముల్లో రైతులు ఎంటీయూ 1293 వరి వంగడాలను సాగు చేసి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చునని ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయం, మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి, పరిశోధనా సహాయ సంచాలకులు డాక్టర్ డి.శ్రీనివాసులు అన్నారు. పూళ్ల గ్రామానికి చెందిన రైతు వి.రాజేంద్రప్రసాద్ దాళ్వాలో సాగు చేసిన ఎంటీయూ 1310, 1293, 1273 వరి క్షేత్రాలను శనివారం వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం సందర్శించింది. ఏలూరు ఏరువాక సమన్వయ కర్త, సీనియర్ శాస్త్రవేత్త కె.ఫణికుమార్‌తో కలిసి సహాయ సంచాలకులు పంట పొలాలను పరిశీలించారు. రైతు సాగు చేస్తున్న వరి వంగడాలు, వాటి దిగుబడులు, యాజమాన్య పద్ధతులు, పంట కాలం తదితర అంశాలపై రైతును అడిగి తెలుసుకున్నారు. సార్వాలో 1310 వరి రకాన్ని సాగు చేయగా 125 రోజుల్లో పంట చేతికందుతుందన్నారు. చేను పడిపోదని, గింజ రాలదన్నారు. పురుగులు, తెగుళ్లను తట్టుకుని ఎకరాకు 60 బస్తాల దిగుబడి వస్తుందని తెలిపారు. అలాగే 1293 వరి రకాన్ని కూడా సాగు చేసామని, ఇది చౌడును తట్టుకుని 115 నుంచి 118 రోజులకు పంట చేతికి అందుతుందని, 62 ఎకరాల దిగుబడి వస్తుందని, గింజ మధ్యస్థంగా సన్నగా ఉంటుందని వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు చౌడు పొలాల్లో ఎంటీయూ 1293 సాగు చేస్తే అధిక దిగుబడులు సాధిస్తారని సహాయ సంచాలకులు పేర్కొన్నారు. అనంతరం ఆర్‌బీకే సిబ్బంది, రైతులకు పురుగు మందులు, తెగుళ్లపై అవగాహన కల్పించారు. విచక్షణారహితంగా పురుగుమందులు, ఎరువులు వాడవద్దని, రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆర్‌బీకే సిబ్బందిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఎస్.నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదలకు ఆపన్నహస్తం



జాలిపూడి సమావేశంలో మాట్లాడుతున్న తేరా ఆనంద్

ఏలూరు రూరల్: సంక్షేమ పథకాలతో పేదలకు ఆపన్నహస్తం అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే మా మద్దతు అంటూ గ్రామీణ వాసులు నినదిస్తున్నారు. శనివారం ఏలూరు రూరల్ మండలం జాలిపూడిలో వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో చిన్నా, పెద్ద, కులం, మతం, వర్గం భేధాలు లేకుండా నాయకులందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ మండలధ్యక్షుడు తేరా ఆనంద్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో గ్రామంలో అర్హత కల్గిన అందరికీ సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. మే 13న నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మరోసారి వైఎస్సార్ సీపీకే పట్టం కట్టాలని కోరారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కృషితో ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకులు, తాగునీటి పైప్‌లైన్, సీసీ రోడ్లు, డ్రెయినేజీలను అభివృద్ధి చేసిందన్నారు. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ డైరక్టర్ పల్లెం ప్రసాద్ మాట్లాడుతూ కొల్లేరు పరిసర భూముల్లో చేపల సాగు ద్వారా ఎస్సీలు ఆర్థికంగా బలపడేందుకు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఎంతో కృషి చేశారన్నారు. టీడీపీకి ఓటు వేస్తే గతంలో మాదిరి జన్మభూమి కమిటీ సభ్యులు పేదలను పీడిస్తారని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు వివరించిన గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు హామీ ఇచ్చారు. సమావేశంలో రాష్ట్ర వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్, డైరక్టర్ మండల కొండలరావు, జాలిపూడి సొసైటీ చైర్మన్ బొల్లిముంత రాము, సర్పంచ్ వీధి నవ్య, ఎంపీటీసీ కాకర్ల తంబి, పార్టీ గ్రామ అధ్యక్షుడు వాసు, కోడిచుక్కల శేషు, మాదేపల్లి సర్పంచ్ కొరపాటి శ్రీరామ్‌ప్రభుదేవ్, బలే బలరామయ్య, గుర్రం శివ పాల్గొన్నారు.

రేపు మండల పరిషత్తు సమావేశం

ఉంగుటూరు: ఎన్నికల నియమావళికి లోబడి మండల పరిషత్తు సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని శనివారం ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి తెలిపారు. ఎటువంటి కొత్త విధాన నిర్ణయాలు తీసుకోకుండా ప్రకటనలు చేయకుండా సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు.